రచన : డా|| సి. భవాని దేవి

సంగీతం : డా|| కె రామాచారి

# కోయిలా పాడవే

కోయిలా పాడవే కలలు తీరువేళ
అలనాటి ఆ స్వప్నం నిజమై నిలిచే వేళ ॥

చిలిపి చిలిపి ఊహలే చిటికెలేసి పిలిచెనే
వలపు వాకిట నిలచిన వాని మనసు తెలిసేనే ॥

అలక నవ్వులు చూడవే ఆగి ఆగి రువ్వునే
చెలియ తాపము తీరగా వాని చూపు చాలునే ॥

మూగసైగ చేయునే మోము దాచి నవ్వునే
తెలి కన్నులు మూయునే వాని వలపు నాదేనే ॥